# జర్నలిస్టుల సమస్యల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలి

## టియుడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న



**చండూరు మార్చి 30 (సూర్య టుడే):** జర్నలిస్టులు తమ సమస్యల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని టియు డబ్ల్యూజే(ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ సంఘ నాయకులు ఆదివారం చండూరులో ఆయనను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ పంచాంగం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఒకరికొకరు పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి అంత ఐక్యమత్యంగా పనిచేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్ రెడ్డి,నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గం అధ్యక్షుడు ఎరుకల వంశీకృష్ణ, టీయూడబ్ల్యూజే(ఐజెయు) నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సంగెపు మల్లేష్, కోశాధికారి సంగెపు మల్లికార్జున్, సహాయ కార్యదర్శి కర్నాటి వెంకటేశం, గంట శ్రీను, మాదగోని శ్రీను, ఆడెపు శంకర్, పోకూరి జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల కార్యాలయంలో ఉగాది వేడుకలు





**నల్గొండ టౌన్ –సూర్య టుడే:** నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో ఆదివారం విశ్వావసు నామ ఉగాది వేడుకలు నిర్వహించారు. ముందుగా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉగాది పచ్చడి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమల మానస వేణు సంగీత విభావరి కార్యక్రమం, పాలు మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్యం, ఆహూతులను అలరించింది. అనంతరం తెలుగు భాషా సాహిత్యం పై, విశేష కృషి చేసిన కవులకు కళాకారులకు ఉగాది పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా, కంచర్ల మాట్లాడుతూ విశ్వవసు నామ సంవత్సరంలో తెలుగు వారందరికీ మంచి జరగాలని భగవంతుడు వారందరికీ ఆయురారోగ్యాలు కలిగించాలని నల్లగొండ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, నల్లగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు చీర పంకజ్ యాదవ్,బొర్ర సుధాకర్, జె వెంకటేశ్వర్లు,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బక్క పిచ్చయ్య, కొండూరు సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి ధోటి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ కరీం పాషా, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు. పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి, అయితగోని యాదయ్య, లు.. సింగం లక్ష్మి, మాజీ కౌన్సిలర్లు మారగోని గణేష్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు గోపి, మాజీ ఎంపిటీసీలు పోగాకు గట్టయ్య, ఊట్కూరు సందీప్ రెడ్డి, మాజీ సర్పంచులు గుండెబోయిన జంగయ్య, కోట్ల జయపాల్ రెడ్డి..బిఆర్ఎస్ పార్టీ నాయకులు కందుల లక్ష్మయ్య , తదితరులు పాల్గొన్నారు

# నిర్దవెల్లిలో చలివేంద్రం ప్రారంభం

**-సేవా కార్యక్రమాలలో**
**మంచినీటి దానం మహా గొప్పది**
**-శేఖర్ అప్పను అభినందిస్తున్న గ్రామస్తులు..**



**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 30)** కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో ఆదివారం కీ:శే దుగ్గి రాచప్ప జ్ఞాపకార్థంగా వారి కుమారులు శేఖరప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రని గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించారు.ప్రతి ఒక్కరికి సేవా చేసే గుణం ఉండాలని ప్రస్తుత పరిస్థితిలో ఎండలు అధికంగా ఉండడంవల్ల ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసిన శేఖరప్పకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి.మక్బుల్, సిల్వర్ మల్లయ్య,జంగయ్య,మల్లేష్, వెంకటేష్,ఆమేర్,ఉమాపతి, గోపాల్, అవ్వారి శ్రీను,పాష,అజాహర్, అశోక్ వజ్రలింగం,ఆంజనేయులు,మూర్తి, శివ,యాదయ్య,నసిర్,అంజి రెడ్డి, పోచాలు,శివశంకర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి గూడ గ్రామంలో పంచాంగ శ్రవణం



**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 30):** కేశంపేట్ మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో ప్రతి సంవత్సరం లాగా ఉగాది పండుగ శుభ సందర్భంగా ఆదివారం పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరామ్ సత్యనారాయణ అయ్యగారు, పంచాంగ శ్రవణం చదివి ప్రతి ఒక్కరికి రాశి ఫలాల గురించి వివరించారు. గ్రామ మాజీ సర్పంచ్తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి, శివయ్య లక్ష్మినారాయణ ,చిన్న చంద్రు నాయక్, సుందరయ్య, నరేందర్ రాఘవేందర్, మోహన్ రెడ్డి ,లింగ రెడ్డి, చిన్న రెడ్డి ,నిరంజన్ ,జంగయ్య ,భక్తులు పాల్గొన్నారు.

## బాబన్నా ఇంట్లో ఉగాది పచ్చడి స్వీకరించిన బీజేపీ నేతలు



**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 30):** షాద్ నగర్ పట్టణంలోతెలుగువారి సంప్రదాయ పండుగ ఉగాది సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య నివాసంలో ఉగాది పచ్చడి తాగుతున్న బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, బీజేపీ కేశంపేట జనరల్ సెక్రటరీ పద్మ కృష్ణయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉగాది పండుగ కొత్త ఆశలను, సంతోషాన్ని తీసుకువస్తుంది. రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది త్వరలో తెలంగాణలో బీజేపీ బలపడాలని, అందరి భాగస్వామ్యంతో రాష్ట్రాభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నాం"అని అన్నారు.

## నూతన పంచాంగ ఆవిష్కరణ



**చండూర్ మార్చి 30 (సూర్య టుడే):** ఆదివారం రోజు శతాబ్ది పంచాంగ కర్త బ్రహ్మశ్రీ పెండ్యాల హనుమంతరావు ఆద్వర్యంలో శ్రీ విశ్వా వాసు నామ సంవత్సర పంచాంగం 2025 26 సంవత్సరం 2025 26 శతాబ్ది పంచాంగం పుస్తకం గుండ్రపల్లి గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, అప్పం లక్ష్మీపతి, బుర్రి సత్తిరెడ్డి, తిరుమణి కృష్ణయ్య, తిరుమణి బిక్షమయ్య, కందుల నరసింహ, భూతరాజు సత్తయ్య, కురుపాటి భూపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉగాది పచ్చడి పంపిణీ



**నల్గొండ టౌన్ –సూర్య టుడే:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సేవా భారతి %a% వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలోనీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి బంధువులకు, అలాగే వైద్య సిబ్బంది, నర్సులు, ఇతర ఉద్యోగులకు ఉగాది ప్రత్యేక పచ్చడిని అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నల్గొండ టూ టౌన్ ఎస్సై సైదులు మాట్లాడుతూ, "ఉగాది పచ్చడి జీవితం లో అనేక రుచుల లాగానే, మన జీవితంలో కూడా ఎన్నో అనుభవాలు ఉంటాయి అని ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆనందాన్ని పంచే అవకాశంగా మారాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో నన్నూరి రామ్ రెడ్డి ఆరోగ్య వికాస్ జిల్లా కార్యదర్శి ఎర్రమాద సుజాత రెడ్డి, సేవా భారతి జిల్లా కోఆర్డినేటర్ భీమనపల్లి శ్రీకాంత్, వికాస తరంగిణి సభ్యులు ఈశ్వర్ రెడ్డి ఎలిజాల నరసింహ, ఆసుపత్రి అధికారులు, వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## స్నేహితులతో ఉగాది పచ్చడి భక్షాలు తింటూ శుభాకాంక్షలు



**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 30):** షాద్ నగర్ పట్టణంలో బైపాస్ సమీపంలోని యాదాద్రి గ్రాండ్ హోటల్ లో స్నేహితులు కలుసుకొని శుభాకాంక్షలు, ఒకరికొకరు తెలియజేస్తూ.. ఉగాది పండుగ పురస్కరించుకొని ఆదివారం పులిమామిడి గంగాధర్ గౌడ్ , ఇంటి నుంచి పచ్చడి, భక్షాలు తీసుకొచ్చి స్నేహితులకు తినిపించి పండగ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆనందం వ్యక్తం చేశారు. స్నేహితులు యన్.రఘునాథ్ యాదవ్, వళ్ళ మనోహర్ రెడ్డి చీపిరి వెంకటేష్ యాదవ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది వేడుకలలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 30):** హైదరాబాదులోనిరవీంద్ర భారతి లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదపండితులు పంచాంగ శ్రవణం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క , మంత్రి జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.

## బూర్గుల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో టైల్స్ ధ్వంసం..

**టైల్స్ ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు..**

**దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్థుల ఆవేదన**




**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 30):** వందలాది మంది విద్యార్థులనుఉన్నతులుగా తీర్చిదిద్దాల్సిన పాఠశాలలో గుర్తుతెలియని దుండగులు పాఠశాలలోకి అక్రమంగా ప్రవేశించి టైల్స్ ను ధ్వంసం చేసిన ఘటన వెలుగు లోకి వచ్చింది. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం పరిధిలో బూర్గుల గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో మరుగుదొడ్ల కోసం ఏర్పాటు చేసిన టైల్స్ ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.సుమారుగా 30 బాక్స్ ల టైల్స్ ని ధ్వంసం చేశారని గ్రామస్థులు తెలిపారు.. పాఠశాలను ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి పాఠశాలలను నిర్మిస్తే వాటిని సంరక్షించుకోవలసిన బాధ్యత అందరిదని ఇలాంటి పనులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉగాది పంచాంగ శ్రవణం- ఎంతోశుభప్రదం

చింతపల్లి శివాలయంలో పంచాంగ శ్రవణం వినిపిస్తున్న ఆదిత్యుని సత్యనారాయణ శర్మ.





**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 30**తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వర శివాలయంలో ఆదివారం పంచాంగ శ్రవణం జరిగింది. గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు శివాలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పచ్చడి తాగి, భక్ష్యాలు భుజించారు. ఆదిత్యుని సత్యనారాయణ శర్మ, భాస్కర్ శర్మ, కిరణ్ శర్మ, మురళీ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం వినిపించారు. గ్రామ ప్రజలు అడిగిన ప్రశ్నలకు పంచాంగం చూసి స్థితిగతులను తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు తేరటిపల్లి రాములు మాట్లాడుతూ....తెలుగువారి తొలి పండగ ఉగాది అని ఈ రోజున షడ్రుచుల పచ్చడిని తినడం ఎంత ముఖ్యమో... పంచాంగ శ్రవణం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఉగాది రోజున జరిగే పంచాంగ శ్రవణానికి ఎన్నో ప్రాముఖ్యతలు ఉన్నాయి అన్నారు. అవేంటంటే...పంచాంగ శ్రవణం అంటే కాలపురుషుడు అయిన శ్రీమహావిష్ణువుని పూజించడమే. దీన్ని కేవలం ఆధ్యాత్మిక విషయంగానే చూడాల్సిన అవసరం లేదని, ఎందుకంటే పంచాంగ శ్రవణానికీ, రైతులకీ కూడా ఎంతో బలమైన బంధం ఉందన్నారు. మనది వ్యవసాయ ఆధారిత దేశమన్నది తెలిసిన విషయమే కదా. పూర్వపు రోజుల్లో వ్యవసాయం బాగా జరిగి పంటలు బాగా పండితే ఊరందరికీ పండగే అన్నట్టుగా ఉండేది. ప్రధానంగా ప్రకృతి మీద ఆధారపడే... రైతులు వ్యవసాయం చేసేవారు. కానీ ఆ ప్రకృతి... భూభ్రమణంతోపాటు ఇతర ఖగోళ పరిస్థితులపైనా ఆధారపడి ఉంటుందని, అందుకే నక్షత్రాలూ, గ్రహాల ప్రభావం... వాటి గమనం గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యమైన విషయంగా భావించేవారు. అయితే, పంచాంగం పూర్వపు రోజుల్లో అచ్చులో ఉండేదని, ఇప్పుడంటే ఎన్నో రకాల పంచాంగాలు జనవరి నాటికే మన చేతుల్లో ఉంటున్నాయి కానీ, పూర్వం పంచాంగం కొన్ని ఊళ్లకి కలిపి కొందరు పెద్ద పండితుల దగ్గర మాత్రమే ఉండేది. అది కూడా తాటాకుల మీద రాసిన పంచాంగం. అలాంటి పంచాంగాన్ని పూజించి ఏ ఆలయంలోనో కూర్చుని.. పురోహితులో, పండితులో చదివి వినిపిస్తుంటే ప్రజలంతా శ్రద్ధగా వినేవారు. తమ రాశులకు ఏ ఫలితాలు దక్కుతాయో, ఆ ఏడాది పండగలూ పబ్బాలూ ఎప్పుడు వస్తాయో, వ్యవసాయం వ్యాపారం వంటివి ఎంతవరకూ లాభిస్తాయో తెలుసుకునేవారు. ఆ ఏడాది ఏ పంటలకు అనుకూలమో తెలుసుకుని అవి మాత్రమే వేసేవారు. ఒక్క వ్యవసాయం అనే కాదు... పెళ్ళిళ్లూ, పేరంటాలూ, పండగలూ, జాతరలూ... ఇలా ముఖ్యమైన పనులు పెట్టుకునే వాళ్లకీ ప్రకృతి గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం కదా. అందుకే పంచాంగం శ్రద్ధగా విని... ఒక సంవత్సరానికి సరిపడా కుటుంబ, సామాజిక కార్యక్రమాలకి తగిన ప్రణాళికలు వేసుకునేవారు. అందువల్లనే ఉగాది రోజున పంచాంగం శ్రవణం ప్రజలకు ముఖ్యమైన కార్యక్రమంగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య, బొలుసాని సత్యనారాయణ, ఉప్పల యాదయ్య, వనం మధు,మోర వెంకటరమణ, ఆలంపల్లి పాండురంగయ్య గునుకుల హరీష్, పసునూరు వెంకటేష్, ఎల్లంకి రవి, నేతాళ్ల సైదులు

# ఘనంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు





**-నసర్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి రాజు యాదవ్.**

**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 30**పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం నసర్లపల్లి మజీద్ లో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం మైనార్టీ సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మైనార్టీ సోదరులతో కలిసి పాల్గొని,ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన దాసరి రాజు యాదవ్. పవిత్ర రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని,ఇఫ్తార్ విందులతో సోదరభావం పెంపొంది,ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో గువ్వల శ్రీనివాస్ రెడ్డి,గుండ్లపల్లి వెంకటేష్, పంబలి వెంకటయ్య నల్ల వెంకటయ్య, బొడ్డుపల్లి జంగయ్య,బిక్కని రాణమ్మ,సిరామోని రాజు, షేక్ ఇమామ్. ఆదినారాయణ, మల్లం నారయ్య, షైక్ నజీర్, షైక్ ఖాసీమ్, షైక్ అబ్బాస్, షైక్ షరీఫ్, షైక్ కుబేర్, షైక్ జాంగిర్, షైకే ఫారూకు, పల్లె మొగులాన్, నల్ల రామకృష్ణ, బీరెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో ఇఫ్తార్ విందు

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్, మాధగోని జంగయ్య గౌడ్.**



**మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 30** రంజాన్ మాసం సందర్భంగా శనివారం రాత్రి ఆరుట్ల గ్రామంలో మంచాల మండలం వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆరుట్ల రంజాన్ మాసంలో ఉపవసం చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి విందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కిసాన్ మండలం అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ .నాయకు డు మాధగోని జంగయ్య గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది ముస్లిం సోదరులతో కలి సి. ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంటుందన్నారు. రంజాన్ మాసంలో ఒక నెల రోజులపాటు పవిత్రమైన మనస్సుతో ఉదయం నుండి సాయంత్రం వరకు మంచి నీరు కూడా త్రాగకుండా ఉపవాసం ఉండటం చాలా గొప్ప విషయం అన్నారు అలాంటి ముస్లింసోద రులతో.కలిసి రంజాన్ మాసం ఇఫ్తార్ .విందులో పాల్గొనడం చాలా.సంతోషంగాఉందన్నారుకులమతాలకు అతీతంగా అందరితో కలిసి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తూ అందరం ఒక్కటే హిందూ ముస్లిం బాయి బాయి అంటూ చెప్పుకునే గొప్ప పండుగ రంజాన్ మాసం ఇఫ్తార్ విందులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం .సోషల్ మీడియా కోఆర్డినేటర్. యండి. బురన్ ,ముస్లిం సోదరులు యస్ డి. ఇర్ఫన్,యండి. జిలని, యూసుఫ్,హైమద్. అమీర్ జాంగిర్. హజిమ్. షాపి పాల్గొన్నారు.

# మయన్మార్‌లో మళ్లీ భూకంపం... పరుగులు తీసిన ప్రజలు



మయన్మార్‌ను భూకంపాలు వెంటాడుతూనే ఉన్నాయి. శుక్రవారం 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపం 1600 మందికిపైగా ప్రాణాలను బలితీసుకుంది. తాజాగా మయన్మార్‌లోని రెండో అతిపెద్ద నగరమైన మాండలే సమీపంలో 5.1 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. దీంతో ప్రజలు ప్రాణ భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. శుక్రవారం సంభవించిన భూకంపం ధాటికి రోడ్లు, వంతెనలు, కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినడంతో సహాయక చర్యలకు విఘాతం కలుగుతోంది. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతుండటంతో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. నిన్న ఏకంగా మూడు భూకంపాలు మయన్మార్ ప్రజలను భయపెట్టాయి. ఉదయం 11.53 గంటలకు 4.3 తీవ్రతతో, మధ్యాహ్నం 2.30 గంటలకు 3.8 తీవ్రతతో, 20 నిమిషాల అనంతరం 4.7 తీవ్రతతో మరో భూకంపం ప్రజలను భయపెట్టింది. శుక్రవారం నాటి భూకంపం కారణంగా థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న హైరైజ్ భవనం కుప్పకూలిన ఘటనలో అక్కడ పనిచేస్తున్న 78 కార్మికుల జాడ ఇంకా తెలియరాలేదు. నగరంలో చనిపోయిన మరో 10 మందిని నిన్న గుర్తించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# షాద్ నగర్‌లో ఘనంగా ఉగాది ఉత్సవాలు నిర్వహించిన బీసీ సేన..





**షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 30):**పట్టణంలో బీసీ సేన షాద్ నగర్ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం భాగ్యనగర్ కాలని ఆమే నివాసంలో ఉగాది పచ్చడి పంచాంగ శ్రవణం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలని వాసులు కాకుండా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పండితులు ద్వారా పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితుడు మాట్లాడుతూ, ఈ సంవత్సరం శుభఫలితాలు కలిగించే యోగాలు నెలకొన్నాయి. అయితే కొన్ని అనిశ్చితతలు ఉంటాయని, శాంతి, క్షేమం కోసం యత్నించాలని సూచించారు. ఉగాది పచ్చడి ప్రత్యేకతను వివరించడంతో పాటు, సంవత్సర రాశి ఫలితాలపై పండితులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల అశోక్, బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్పా, చెన్న బాలారాజు, వరప్రసాద్, తంగేడు పల్లి శంకర్, భూషం నరేష్, బాస రాజేందర్, పాలరి శ్రీను, శివ ముదిరాజ్ సురేందర్, రవి తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకులు నవనీత, సౌజన్య, మమత, ఉమా దేవి, నారద బాలమణి, సుజాత, శాంత, శకుంతల, వసంత తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన బీసీ సేనకు స్థానికులు అభినందనలు తెలిపారు.

# ప్రశాంతపురి తండాలో సేవలాల్ మహారాజ్ బోగ్ -బండరో.. కార్యక్రమం



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 30** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా... ఆదివారం ప్రశాంతపురి తండా గ్రామపంచాయతీలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ బోగ్ బండరో.. కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి తండా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేతావత్ బీల్యా నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో అందరు అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తండా ప్రజలందరూ మరియు హచ్య నాయక్, సేవ్యనాయక్,నర్సింగ్ నాయక్, కేతావత్ కిషన్ నాయక్, జగన్ నాయక్, శ్రీనునాయక్ ,చంద్రు నాయక్, దేవా నాయక్, గోవర్ధన్ నాయక్, రవీందర్ నాయక్, ఇస్లావత్ చందర్ నాయక్, శ్రావణ్ కుమార్ నాయక్, పకీరనాయక్, నారాయణనాయక్, లచ్చిరాం నాయక్, లాలు నాయక్ , జైపాల్ నాయక్, మెగ్య నాయక్, పూర్యానాయక్ హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై టోల్ ఛార్జీల తగ్గింపు!

**-నేటి అర్ధరాత్రి నుంచి తగ్గింపు అమల్లోకి**

**-వచ్చే ఏడాది మార్చి 31 వరకు తగ్గింపు ధరలు**

**-తెలంగాణలో పంతంగి, కేతేపల్లి, ఏపీలో చిల్లకల్లు వద్ద టోల్‌ప్లాజాలు**

హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఇది శుభవార్తే. ఈ మార్గంలో ప్రయాణించే వాహనాలకు టోల్ రుసుములను తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) నిర్ణయం తీసుకుంది. నేటి అర్ధరాత్రి నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి (65)పై తెలంగాణలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలో చిల్లకల్లు (నందిగామ) వద్ద టోల్‌ప్లాజాలు ఉన్నాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు రూ. 15, రెండు వైపులా అయితే రూ. 30, తేలికపాటి వాణిజ్య వాహనాలకు ఒకవైపు రూ. 25, ఇరువైపులా అయితే రూ. 40, బస్సు, ట్రక్కులకు ఒకవైపు ప్రయాణానికి రూ. 50, ఇరువైపులా అయితే రూ. 75 వరకు టోల్ తగ్గించారు. చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద అన్ని వాహనాలకు కలిపి ఒకవైపునకు రూ. 5, ఇరువైపులా అయితే రూ. 10 చొప్పున మాత్రమే టోల్ తగ్గించారు. అలాగే, 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు టోల్ రుసుములో 25శాతం మినహాయింపు ఉంటుంది. వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఈ ధరలు అమల్లో ఉంటాయి. టోల్ తగ్గింపు అనంతరం పంతంగి టోల్ ప్లాజా వద్ద కారు, జీపు, వ్యాన్, లైట్ మోటారు వాహనానికి ఒకవైపు రూ. 80, ఇరువైపులా అయితే రూ. 115 వసూలు చేస్తారు. కొర్లపహాడ్ వద్ద ఒకవైపునకు రూ. 120, ఇరువైపులా అయితే రూ. 180, చిల్లకల్లు ప్లాజా వద్ద ఒకవైపునకు 105, ఇరువైపులా అయితే 155 వసూలు చేస్తారు. లైట్ కమర్షియల్ వాహనం, లైట్ గూడ్స్ వాహనం, మినీ బస్సుకు పంతంగిలో ఒకవైపునకు రూ. 125, ఇరువైపులా అయితే రూ. 190, కొర్లపహాడ్‌లో వరుసగా రూ. 195, రూ. 295, చిల్లకల్లులో వరుసగా రూ. 165, రూ. 250 చొప్పున వసూలు చేస్తారు. బస్సు, లేదా ట్రక్కు (2 యాక్సిల్) వాహనాలకు పంతంగిలో ఒకవైపునకు రూ. 265, ఇరువైపులకు రూ. 395, కొర్లపహాడ్‌లో రూ. 410, రూ. 615, చిల్లకల్లు టోల్‌ప్లాజాలో రూ. 350, రూ. 520 వసూలు చేస్తారు. వాణిజ్య రవాణా వాహనాల(3 యాక్సిల్)కు పంతంగిలో ఒకవైపునకు రూ. 290, ఇరువైపులా అయితే రూ. 435, కొర్లపహాడ్‌లో వరుసగా రూ. 450, రూ. 675, చిల్లకల్లులో రూ. 380, రూ. 570 వసూలు చేస్తారు.